ఉరుస్తున్న పాఠశాల భవనం

నార్నూర్‌లోని జిల్లా పరిషత్ సెకండరి పాఠశాల భవనం

నార్నూర్‌లోని జిల్లా పరిషత్ సెకండరి పాఠశాల భవనం చిన్న పాటి వర్షానికి ఉరుస్తున్నది. రెండు రోజులుగా కురుస్తున్న వర్షానికి భవనంపై నుంచి ఉరుస్తుండడంతో ఉపాధ్యాయులతో పాటు విద్యార్థులు ఇబ్బందులు పడుతున్నారు. ఈ పాఠశాలలో ఆరు నుంచి పదో తరగతి వరకు విద్యబోధన కొనసాగుతున్నది. 110 మంది విద్యార్థులు విద్యను అభ్యసిస్తున్నారు. ప్రభుత్వం లక్షల రూపాయలు మంజూరు చేసిన్నప్పటికీ సంబంధిత శాఖ అధికారుల నిర్లక్ష్యంతో సదరు కాంట్రాక్టరు ఏ పనిని కూడా సరిగా పూర్తి చేయడం లేదన్న ఆరోపణలున్నాయి. ప్రభుత్వ పాఠశాలలో కనీస సదుపాయలు కల్పించడంలో ప్రభుత్వం విఫలమవుతుండడంతో తల్లిదండ్రులు తమ పిల్లలను ప్రైవేట్ పాఠశాలలకు పంపే పరిస్థితి నెలకొంది. ఇప్పటికైన సంబంధిత శాఖ అధికారులు స్పందించి మరమ్మతులు చేపట్టి కనీస సౌకర్యాలు కల్పించాలని విద్యార్థులు, తల్లిదండ్రులు కోరుతున్నారు. -నార్నూర్, జూన్ 18

భవనంపై నుంచి ఉరుస్తున్న దృశ్యం

విద్యుత్ సరఫరాకు అంతరాయం

స్తంభంపైన తీగలు సరి చేస్తున్న సిబ్బంది

బోథ్, జూన్ 18 : మండలంలోని పొచ్చెర 33/11 కేవీ సబ్ స్టేషన్ పరిధిలోని కౌఠబీ) ఫీడర్‌కు విద్యుత్ సరఫరాలో అంతరాయం ఏర్పడింది. సోమవారం సాయంత్రం ఈదురుగాలులతో కూడిన వర్షంతో పెద్దవాగు సమీపంలో విద్యుత్ స్తంభాలు నేలకొరిగాయి. సాయంత్రం 6 నుంచి మంగళవారం మధ్యాహ్నం ఒంటి గంట వరకు సరఫరా నిలిచిపోయింది. కన్గుట్ట, కౌఠ(బీ), సాంగి, డెమ్మి, రాంనగర్ వాసులు ఇబ్బంది పడ్డారు. ఏఈ రామకృష్ణ ఆధ్వర్యంలో సబ్ ఇంజినీర్ వెంకటేశ్, జేఎల్ఎం మనోజ్, సిబ్బంది రమణ మరమ్మతులు చేసి విద్యుత్ సరఫరాను పునరుద్ధరించారు.

బాధిత కుటుంబానికి పరామర్శ

ఇంద్రవెల్లి, జూన్ 18: ఇంద్రవెల్లి మండలం హీరాపూర్ గ్రామ పంచాయతీ పరిధిలోని మారుతిగూడకు చెందిన మాజీ సర్పంచ్ గోడం నాగోరావ్ గుండెపోటుతో మృతి చెందాడు. బాధిత కుటుంబ సభ్యులను మంగళవారం ఎమ్మెల్యే వెడ్మ బొజ్జూపటేల్ పరామర్శించారు. అనంతరం కుటుంబ సభ్యులకు ఆర్థిక సాయం అందజేశారు. ఆయన వెంట కాంగ్రెస్ పార్టీ మండలాధ్యక్షుడు ముకాడే ఉత్తమ్, పట్టణ అధ్యక్షుడు ఎండీ జహీర్, మాజీ మండలాధ్యక్షుడు సోమోరే నాగోరావ్, మండల మాజీ కోఆప్షన్ సభ్యుడు ఎండీ మసూద్, ఎస్సీ సెల్ జిల్లా నాయకులు సోన్‌కాంబ్లే జితేందర్, మాజీ సర్పంచ్ కినక జుగాదిరావ్, మండల నాయకులు ఉన్నారు.

PUBLIC NOTICE

My client Sri Jadhav Gabbar Singh S/o. Jadhav Deshya naik R/o. Shivnoor, Mdl. Jainoor Dist. Asifabad, has lost the Original Document No. 3878/2016 of SRO Adilabad, pertaining of is intending to sell plot No.111, in Sy.No.3/2/1 situated at Battisawargaon, Adilabad and my client has lost original registered document No. 3878/2016.

That, any body who get / deals or misuses in respect of the registered sale deed No. 3878/2016 will be doing at his risk and will be liable for criminal action in the future.

Hence who ever found/ received or got the registered sale Deed No.3878/2016, kindly hand over the same to my client or to the address below.

Sd/- K.RAMANAIAH, Advocate
H.No.14-34/1, Police Colony, Battisawargaon Road, Adilabad 504002
Cell: 9440441126

PUBLIC NOTICE

General public are hereby informed that my client **M/S.Shriram Finance Ltd, Nirmal Branch, Dist. Nirmal** agreed to accord Loan to **Kummari Naveen** S/o.Muthanna, Occ:Business, R/o. H.No. 5-6-62, Budhawarpet, Nirmal Town and Mandal, Nirmal District 504106 mortgage of the schedule referred property of **Kummari Sumalatha** (Co-Borrower / Property holder). The above prospective loanee agreed to create first charge against schedule property mentioned below in favor of my client company. If any person having any title, claim, or objection of whatsoever nature may put forth their claims before me within **(7) days** of this notice. The objections raised afterwards shall be deemed to be 'waived' and not binding on my client company and my client shall proceed further for according above loan by Mortgage of the schedule property... Hence this notice..

SCHEDULE OF THE PROPERTY

That the open plot No.41 & 42 comprised under Sy.No.525/7 admeasuring total area (40'x50')x2=4000.00 Sq.fts equal to 444.44 Sq.Yds or say 371.60 Sq.Mtrs situated at Chincholi (B) Village of Sarangapur (M), Nirmal District, within the limits of Gram Panchayat Chincholi, under the Jurisdiction of Regn. Sub Dist Nirmal, Regn. Dist Adilabad (Subject Matter of Regd. Sale Deed Doct No.4412/2022 Dtd. 06.06.2022 SRO Nirmal. **Bounded as East:** 30'fts wide road, **West:** 30' fts wide Road, **North:** 30'fts wide Road, **South:** Plot No.40 & 43

Sd/- R.JAGADISHWER RAO, Advocate
Subhashnagar, Nizamabad.Cell:98480 94409

PUBLIC NOTICE

All the general public hereby informed that **Mr.Ulli Rajashekhar S/o. Sudharshan, Occ:Carpenter, R/o. H.No.23-59, Shanthinagar, Khanapur, Dist. Nirmal,Telangana State** intended to deposit his title deeds of the over the property of the house No.23-59/1, admeasuring 32'x50=1600 Sq.feet=177.77 Sq.yards =148.64 Sq.meters situated at Khanapur, under limits of municipality Khanapur, Dist.Nirmal, Telangana State which is bounded by East: house of Padakanti Mallaiah, West: 6' wide common way, North: 8' wide common way, South: house no.23-59 of Ulli Ravi Kumar. At present **Sri.Ulli Rajashekhar S/o. Sudharshan** is intended to create **EQUITABLE MORTGAGE** in favour of M/s. Shriram Finance Ltd., Branch:Nirmal for the purpose of Small & Medium Enterprises loan.

As such if any person or persons have any interest or any other right or title over the said property can furnish their objections if any, for the said creation of mortgage, and if they have any claims with regard to title and have any documents related to the said property also can file and furnish the same at my office within a week days time from the publication of this notice. If any objections pertains to the said property raised after the said stipulated time, shall not be entertained and considered. Hence this notice.

Sd/- J.KRISHNA MOHAN RAO, Advocate
H.no1-3-458, Shastrinagar, South Nirmal
Nirmal 504106, Cell: 9959298938

24న చలో ఉట్నూర్

ఉట్నూర్, జూన్ 18 : ఆదివాసుల సమస్యలు పరిష్కరించాలని ఈ నెల 24వ తేదీన ఉట్నూర్‌లోని ఐటీడీఏలో ధర్నా నిర్వహించనున్నట్లు ఆదివాసీ హక్కుల పోరాట సమితి తుడుందెబ్బ ఉమ్మడి జిల్లా అధ్యక్షుడు పుర్కా బాపురావ్ మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. మెగా ప్రత్యేక డీఎస్సీ, బ్యాగ్‌లాక్ పోస్టుల భర్తీ, జీవో నంబర్ 3 ఉద్యోగస్తుల పదోన్నతులు, బదిలీలు, పోడు భూముల రైతులకు పట్టాలు ఇవ్వాలని ఈ ధర్నా చేపడుతున్నామని పేర్కొన్నారు. ఈ ధర్నా విజయవంతం చేసేందుకు 9 తెగల నాయకులు, ఉద్యోగ సంఘాల నాయకులు, విద్యార్థులు, మేధావులు, ఆయా అనుబంధ సంఘాల నాయకులు పాల్గొనాలని కోరారు.

తాగునీరు, విద్యుత్ సౌకర్యాలు కల్పించాలి

ఇన్‌చార్జి మేనేజర్‌కు వినతిపత్రం ఇస్తున్న జిల్లా కార్యదర్శి వర్గ సభ్యుడు వెంకటనారాయణ

ఎదులాపురం, జూన్ 18 : మావల 170 కాలనీలో పేదల ఇండ్లకు ఇంటి నంబర్లు ఇచ్చి తాగునీరు, విద్యుత్ సౌకర్యాలు కల్పించాలని సీపీఐ ఎంఎల్ న్యూడెమోక్రసీ పార్టీ జిల్లా కార్యదర్శి వర్గ సభ్యుడు బీ వెంకట్‌నారాయణ డిమాండ్ చేశారు. మంగళవారం ఆదిలాబాద్‌లోని మున్సిపల్ కార్యాలయం ఎదుట 170 కాలనీవాసులతో కలిసి ఆందోళన చేపట్టారు. అనంతరం మున్సిపల్ ఇన్‌చార్జి మేనేజర్ జాదవ్ కృష్ణకు వినతిపత్రం ఇచ్చారు. ఈ సందర్భంగా జిల్లా కార్యదర్శి వర్గ సభ్యుడు వెంకట నారాయణ మాట్లాడుతూ ఎలాంటి సౌకర్యాలు లేకుండా ప్రాణాలు అరిచేతిలో పెట్టుకొని చిమ్మచీకట్లో నివసిస్తున్నామన్నారు. గత ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వస్తే సౌకర్యాలు కల్పిస్తామని హామీ ఇవ్వడం జరిగిందన్నారు. నివసిస్తున్న పేదలకు కనీస సౌకర్యలు కల్పించాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో పీడీఎస్‌యూ జిల్లా అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు ఎర్రజి హరీశ్, మడావి గణేశ్, పీవైఎల్ జిల్లా నాయకుడు మారుతి, ఏఐకేఎంఎస్ జిల్లా నాయకుడు వామన్, నాయకులు గంగమ్మ, మనోజ్, కాలనీవాసులు పాల్గొన్నారు.

దివ్యాంగుల అభ్యున్నతికి పెద్దపీట

ఉట్నూర్, జూన్ 18 : రాష్ట్ర ప్రభుత్వం దివ్యాంగల అభ్యున్నతికి పెద్దపీట వేస్తున్నదని ఖానాపూర్ ఎమ్మెల్యే వెడ్మ బొజ్జూపటేల్ అన్నారు. మండల కేంద్రంలోని కుమ్రం భీం కాంప్లెక్స్‌లో అలింకో సంస్థ సహాయంతో మంగళవారం దివ్యాంగులకు బ్యాటరీ మోటర్ సైకిళ్లను అందజేశారు. కార్యక్రమంలో అధికారులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు పాల్గొన్నారు.

ప్రభుత్వపరంగా ఆదుకుంటాం

బోయవాడ కాలనీకి చెందిన ఐకేపీ అడ్మినిస్ట్రేషన్ అసిస్టెంట్ రాజలింగు ఇటీవల రోడ్డు ప్రమాదంలో మృతి చెందాడు. బాధిత కుటుంబ సభ్యులను ఎమ్మెల్యే వెడ్మ బొజ్జూపటేల్ పరామర్శించారు. మృతి గల కారణాలను అడిగి తెలుసుకున్నారు. మనోధైర్యంగా ఉండాలని భరోసా ఇచ్చారు. ప్రభుత్వపరంగా ఆదుకుంటామని హామీ ఇచ్చారు. అనంతరం కుటుంబ సభ్యులకు ఆర్థిక సాయం అందజేశారు. ఆయన వెంట నాయకులు ఉన్నారు.

గ్రామాల అభివృద్ధికి కృషి చేస్తా

ఉట్నూర్ రూరల్, జూన్ 18: మారుమూల గ్రామాల అభివృద్ధికి కృషి చేస్తానని ఎమ్మెల్యే వెడ్మ బొజ్జూపటేల్ అన్నారు. హర్కాపూర్ తండా గ్రామంలో ఆయన పర్యటించారు. గ్రామస్తులతో మాట్లాడి సమస్యలు అడిగి తెలుసుకున్నారు. గ్రామాల్లో తాగునీరు, రహదారులు, సీసీ రోడ్లు, మురుగు నీటి కాల్వలు వంటి పనులపై ప్రత్యేక దృష్టి సారించడం జరుగుతుందని అన్నారు. తమ ప్రభుత్వం ఇచ్చిన హామీలకు కట్టుబడి ఉందని అన్నారు. కార్యక్రమంలో గ్రామస్తులు, నాయకులు పాల్గొన్నారు.

ఉట్నూర్: దివ్యాంగులకు ట్రై సైకిల్ పంపిణీ చేస్తున్న ఖానాపూర్ ఎమ్మెల్యే వెడ్మ బొజ్జూపటేల్

నాణ్యమైన విద్యను అందించాలి

నిర్మల్ అర్బన్, జూన్ 18 : విద్యార్థులకు నాణ్యమైన విద్యను అందించాలని నిర్మల్ ఎమ్మెల్యే ఏలేటి మహేశ్వర్ రెడ్డి అన్నారు. మంగళవారం పట్టణంలోని సోఫినగర్ గురుకుల బాలికల విద్యాలయం, శాంతినగర్ కాలనీలోని కేజీబీవీలను తనిఖీ చేశారు. పాఠశాలలోని రిజిస్టర్లను పరిశీలించారు. పాఠశాలల్లో ఏమైనా సమస్యలు ఉంటే తమ దృష్టికి తీసుకురావాలని వెంటనే పరిష్కరిస్తానని హామీ ఇచ్చారు. అనంతరం విద్యార్థులకు పాఠ్యపుస్తకాలు, యూనిఫాంలను అందజేశారు. కార్యక్రమంలో ఎస్‌వో సుజాత, ఉపాధ్యాయులు, నాయకులు పాల్గొన్నారు.

ఉపాధ్యాయులతో మాట్లాడుతున్న నిర్మల్ ఎమ్మెల్యే ఏలేటి మహేశ్వర్ రెడ్డి

ఎమ్మెల్యేకు ఆహ్వానపత్రిక అందజేత

నిర్మల్‌లోని మంచిర్యాల చౌరస్తా (శివాజీ చౌక్‌లో) ఈ నెల 20వ తేదీన గురువారం నిర్వహించే శివాజీ పట్టాభిషేక వేడుకులకు రావాలని కోరుతూ బీజేపీ శాసన సభా పక్ష నేత ఎలేటి మహేశ్వర్ రెడ్డికి ఆయన నివాసంలో శివాజీ విగ్రహ కమిటీ సభ్యులు ఆహ్వాన పత్రికను అందజేశారు. కార్యక్రమంలో అధ్యక్షుడు మెడిసెమ్మ రాజు, సభ్యులు దత్తు, ఘన్‌శ్యాం, శంకర్, డాక్టర్ కృష్ణంరాజు, శాంతిలాల్ పాటిల్, అశోక్, విలాస్ పాల్గొన్నారు.

విద్య సామగ్రి అందజేత

సోన్, జూన్ 18 : నిర్మల్‌లోని సోఫినగర్‌లో గల సోన్ కేజీబీవీని ఎమ్మెల్యే ఏలేటి మహేశ్వర్‌రెడ్డి సందర్శించారు. విద్యార్థులకు విద్యా సామగ్రిని అందించారు. ఆయన వెంట పాఠశాల ఎస్‌వో లత, నాయకులు ఉన్నారు.

బొడ్డొనికుంట సుందరీకరణకు చర్యలు

ఖానాపూర్, జూన్ 18: పట్టణంలోని శాంతినగర్ కాలనీని అనుకొని ఉన్న బొడ్డొనికుంట సుందరీకరణకు తగిన చర్యలు తీసుకుంటున్నట్లు మున్సిపల్ చైర్మన్ రాజురా సత్యం పేర్కొన్నారు. వానకాలం సీజన్‌లో పలు కాలనీల నుంచి మురుగు కాలువల ద్వారా కుంటలోకి నీరు రావడంతో ప్రజలు, పశువులు అనారోగ్యం బారిన పడకుండా చర్యలు చేపడుతున్నట్లు తెలిపారు. మురుగు నీటితో పాటు వ్యర్థలు కుంటలోకి రాకుండా తాత్కాలిక డ్రైనేజీ ద్వారా ఇరత ప్రాంతాలకు నీటిని మళ్లించారు. దశబ్దల సమస్యను పరిష్కరించడంతో స్థానికులు హర్షం వ్యక్తం చేశారు. ఆయన వెంట మున్సిపల్ వైస్ చైర్మన్ కావలి సంతోష్, కాలనీ వాసులు ఉన్నారు.

పోలీస్ హెడ్ క్వార్టర్స్‌లో 22న వేలం

ఎదులాపురం, జూన్ 18 : ఆదిలాబాద్ జిల్లాలోని పోలీసు వాహనాలకు సంబంధించిన స్పేర్ పార్ట్స్‌కు ఎస్పీ గౌష్ ఆలం ఆదేశాల మేరకు బహిరంగ వేలం నిర్వహించనున్నట్లు ఆర్ఐ సీఐ మురళి ఒక ప్రకటనలో తెలిపారు. ఆన్ సర్వీస్ అబులవ స్పేర్‌పార్ట్స్, ఒక లాట్, బ్యాటరీలు 167, టైర్లు 504, వాడిన ఇంజన్ ఆయిల్ 5500 లీటర్లు ఈ నెల 22వ తేదీన ఉదయం 11 గంటలకు స్థానిక పోలీస్ హెడ్‌క్వార్టర్స్‌లో బహిరంగ వేలం వేయబడుతుందని పేర్కొన్నారు. ఆసక్తి గల వారు ఇతర వివరాల కోసం 9494433221 నంబర్‌ను సంప్రదించాలని సూచించారు.

విద్యార్థులకు ప్రశంసా పత్రాలు

ప్రశంసా పత్రాలు అందుకున్న విద్యార్థినులు

భైంసా, జూన్ 18 : హైదరాబాద్‌లోని రవీంద్ర భారతిలో భారత్ ఆర్ట్స్ అకాడమీ ఆధ్వర్యంలో నిర్వహించిన జయహో తెలంగాణ కార్యక్రమంలో భైంసా పట్టణానికి చెందిన 15 మంది విద్యార్థులు ప్రతిభను కనబరిచి ప్రశంసా పత్రాలు అందుకున్నట్లు శ్రీ నయనం నృత్య కళానిలయం ఉపాధ్యాయురాలు రంగు స్వామ్య తెలిపారు. ఇందులో జాన్వి, ప్రణవశ్రీ, ప్రజ్ఞశ్రీ, శ్రీనిధి, సుష్మా, అన్విత, రక్ష, లాస్య, నిత్య, ప్రణస్య, నైనిక, శ్రేష్ట, దివ్యవాణిలకుప్రశంసాపత్రాలు అందజేశారన్నారు.

అభివృద్ధిలో భాగస్వాములు కావాలి

పసుపు ఉడకబెట్టే యంత్రాలను ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే రామారావు పటేల్

లోకేశ్వరం, జూన్ 18 : కేంద్ర ప్రభుత్వ పథకమైన రైతు ఉత్పత్తి దారుల సంస్థ పథకంలో భాగంగా మహిళా అభివృద్ధి సొసైటీ సంస్థ యొక్క సహకారంతో లోకేశ్వరంలో ఏర్పాటైన లోకేశ్వర మహిళా రైతు ఉత్పత్తి దారుల కంపెనీ లిమిటెడ్ యొక్క అగ్రి ఇన్పుట్ స్టోర్, కేంద్ర ప్రభుత్వ శాఖ అయిన సుగంధ ద్రవ్యాల బోర్డు సబ్సిడీ కింద రైతు ఉత్పత్తి దారుల సంస్థకు వచ్చిన పసుపు ఉడకబెట్టే యంత్రాలు, పాలిషర్లను మంగళవారం ముథోల్ ఎమ్మెల్యే రామారావు పటేల్ ప్రారంభించారు. అనంతరం సుగంధ ద్రవ్యాల బోర్డు కింద వచ్చిన 50 టార్పాలిన్ షీట్లను సభ్యులైన రైతు లబ్ధిదారులకు పంపిణీ చేశారు. కార్యక్రమంలో మహిళా రైతు ఉత్పత్తిదారుల సంస్థ చైర్మన్ నాగమణి, మహిళా అభివృద్ధి సంస్థ ప్రాజెక్టు డైరెక్టర్ మురళి, ప్రాజెక్టు మేనేజర్ రాజేశ్వర్, సంస్థ సీఈవో మేఘన, అకౌంటెంట్ గణేశ్, అసెంబ్లీ జాయింట్ కన్వీనర్ సుమన్ కుమార్, ప్రజా ప్రతినిధులు జయసాగర్ రావు, మెండే శ్రీధర్, పోతన్న, భాస్కర్, సాయన్న, ఎంపీటీసీ జీవన్, బీజేపీ నాయకులు పాల్గొన్నారు.

ట్రస్మా ఆధ్వర్యంలో ప్రేరణ తరగతులు

నిర్మల్ అర్బన్, జూన్ 18 : నిర్మల్ జిల్లాలోని ప్రైవేట్ పాఠశాలల పదో తరగతి విద్యార్థులకు, అన్ని స్థాయిల ఉపాధ్యాయులకు తెలంగాణ రికగ్నైజ్డ్ స్కూల్ మేనేజ్‌మెంట్ అసోసియేషన్ (ట్రస్మా) రాష్ట్ర శాఖ వారి సహకారంతో ఈ నెల 20వ తేదీన మానసిక ప్రేరణ (మోటివేషన్) తరగతులు నిర్వహించనున్నట్లు నిర్మల్ ట్రస్మా అధ్యక్షుడు వెంకటేశ్వర్ రావు తెలిపారు. నిర్మల్‌లోని ఆర్.కె. కన్వెన్షన్ హాల్‌లో విద్యార్థులకు ఉదయం 10:30 నుంచి మధ్యాహ్నం 1 గంట వరకు, ఉపాధ్యాయులకు మధ్యాహ్నం 2 నుంచి సాయంత్రం 4: 30 గంటల వరకు తరగతులను ప్రముఖ సినీ, టీవీ నటుడు మోటివేటర్ ప్రదీప్ నిర్వహిస్తున్నాడని ట్రస్మా పాఠశాలల యాజమన్యాలు ఈ అవకాశాన్ని వినియోగించుకోవాలని కోరారు.

అధిక ఫీజును నియంత్రించాలి

భైంసా, జూన్ 18 : ప్రైవేట్, కార్పొరేట్ విద్యాసంస్థల్లో అధిక ఫీజులను నియంత్రణ చేస్తూ, కామన్ ఫీజు విధానాన్ని అమలు చేయాలని బీసీ హక్కుల పరిరక్షణ సమితి ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లా కన్వీనర్ సుంకెట పోశెట్టి పేర్కొన్నారు. అంతేగాకుండా పెండింగ్‌లో ఉన్న ఫీజు రీఎంబర్స్‌మెంట్, స్కాలర్ షిప్‌ను వెంటనే విడుదల చేయాలన్నారు.

విద్యుత్ షాక్‌తో గేదె మృతి

నిర్మల్ అర్బన్, జూన్ 18 : నిర్మల్ మంజులాపూర్ కాలనీలోని భోజన్నకు చెందిన గేదె మంగళవారం విద్యుత్ షాక్‌తో మృతి చెందింది. కాలనీ శివారులోని ఖాళీ స్థలంలో గడ్డి మేస్తూ ఉండగా పంట పొలాలకు అమర్చిన కరెంట్ వైర్ తెగి గేదె మీద పడడంతో అక్కడికక్కడే మృతి చెందింది. స్థానికులు వెటర్నరీ డాక్టర్ ప్రియాంకకు సమాచారం అందించగా పోస్ట్‌మార్టం నిర్వహించి పంచనామా చేశారు.

అంబులెన్స్ సిబ్బందికి సన్మానం

భైంసా, జూన్ 18 : 108 అంబులెన్స్ సిబ్బందిని జీడీఆర్ మల్టీ స్పెషాలిటీ దవాఖాన ఎండీ డాక్టర్ అనిల్ కుమార్ జాదవ్ మంగళవారం ఘనంగా సన్మానించారు. ఇటీవల గుండెపోటుతో అపస్మారక స్థితికి చేరిన వ్యక్తికి ఈఎంటీ పూజారి లక్ష్మణ్, అంబులెన్స్ డ్రైవర్ ఖాజా మొయినుద్దీన్ సీపీఆర్ చేసి ప్రాణాన్ని కాపాడినందుకు అభినందిస్తూ సన్మానించారు. కార్యక్రమంలో ఎస్‌టీయూ రాష్ట్ర అదనపు ప్రధాన కార్యదర్శి నాంపల్లి నాగభూషణ్, ఎస్‌టీయూ భైంసా మండల ప్రధాన కార్యదర్శి గోరేకర్ శంకర్, దవాఖాన కోఆర్డినేటర్ జాదవ్ పుండలిక్ రావు పాటిల్, సిబ్బంది పాల్గొన్నారు.

108 సిబ్బందిని సన్మానిస్తున్న డాక్టర్ అనిల్ కుమార్ జాదవ్, పలువురు

నిర్మల్ డిపోకు అవార్డులు

అవార్డులు అందుకున్న డ్రైవర్లు, కండక్టర్లు

నిర్మల్ అర్బన్, జూన్ 18 : తెలంగాణ రాష్ట్ర రోడ్డు రవాణా సంస్థ ఆదిలాబాద్ రీజియన్ పరిధిలో ఉత్తమ ప్రతిభ కనబర్చిన 11 మంది డ్రైవర్లు, కండక్టర్లకు రీజినల్ మేనేజర్ సోలోమాన్ ప్రగతి చక్ర అవార్డులు, ప్రశంసాపత్రాలు అందజేశారు. తోటి ఉద్యోగులు వారిని ఆదర్శంగా తీసుకొని బాధ్యతగా విధులు నిర్వహించాలన్నారు. కార్యక్రమంలో డిప్యూటీ రీజినల్ మేనేజర్ ప్రణీత, ప్రవీణ్, నిర్మల్ డిపో మేనేజర్ ప్రతిమా రెడ్డి, ఆదిలాబాద్, ఆసిఫాబాద్ డీఎం కల్పన, విశ్వనాథ్ పాల్గొన్నారు.

విద్యుత్ సరఫరా పునరుద్ధరణ

స్తంభాలకు లాగిన విద్యుత్ తీగలు

కుంటాల, జూన్ 18 : కుంటాల మండలం ఓలా గ్రామంలోని ఒకటో వార్డులోని కాలనీలో అకాల వర్షానికి, ఈదురు గాలులకు విద్యుత్ తీగలు తెగిపడడంతో విద్యుత్ సరఫరా నిలిచిపోయింది. ఈ సమస్య పరిష్కరించాలని నమస్తే తెలంగాణలో కథనం ప్రచురితం కావడంతో విద్యుత్ అధికారులు స్పందించి విద్యుత్‌ను పునరుద్ధరించారు. సమస్యను అధికారుల దృష్టికి తీసుకువచ్చి పరిష్కారానికి దోహదపడిన నమస్తే తెలంగాణకు కాలనీవాసులు కృతజ్ఞతలు తెలిపారు.

ఆత్మీయ సమ్మేళనం

పాఠశాల భవనం ముందు ఉపాధ్యాయులతో పూర్వ విద్యార్థులు

కుంటాల, జూన్ 18 : కుంటాలలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో 2006-07 బ్యాచ్ పదో తరగతి విద్యార్థులు మంగళవారం ఆత్మీయ సమ్మేళనం నిర్వహించారు. కుటుంబ సభ్యులతో కలిసి సహపంక్తి భోజనాలు చేశారు. పాఠశాల ఆవరణలో ఫొటోలు దిగి జ్ఞాపకాలను నెమరువేసుకున్నారు. పూర్వ ఉపాధ్యాయులను సన్మానించారు.

సొంత ఖర్చుతో పైపులు వేయించిన నాయకులు

లోకేశ్వరం, జూన్ 18 : లోకేశ్వరం మండలం రాయపూర్ కాండ్లి గ్రామంలోని ప్రాథమిక పాఠశాల ఆవరణలో మురుగునీరు నిలిచి హనుమాన్ మందిరం వైపు వెళ్లే ప్రజలకు ఇబ్బంది అవుతుందని గమనించిన నాయకులు నాలం గంగయ్య దాదాపు రూ. 15 వేలతో పైపులు వేయించారు.

సర్కారు బడిలోనే పూర్తి సదుపాయాలు

నిర్మల్ అర్బన్, జూన్ 18 : ప్రభుత్వ బడిలోనే సకల సౌకర్యాలు అందుబాటులో ఉన్నాయని విద్యార్థులంతా సర్కారు బడిలోనే చదువుకోవాలని కౌన్సిలర్ మేడారం అపర్ణ- ప్రదీప్ అన్నారు. మంగళవారం పట్టణంలోని జుమ్మోరాత్ పేట్ ఉన్నత పాఠశాలలో విద్యార్థులకు యూనిఫాం పంపిణీ చేశారు. కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయుడు అల్లం రవి బాబు, మాజీ కౌన్సిలర్ మేడారం ప్రదీప్, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

దరఖాస్తుల స్వీకరణ

నిర్మల్ చైన్‌గేట్, జూన్ 18 : నిర్మల్ జిల్లా వైద్యారోగ్య శాఖ పరిధిలోని జాతీయ ఆరోగ్య మిషన్‌లో భాగంగా పీఎంజన్‌మన్ పథకం కింద ఒప్పంద ప్రాతిపదికన పలు ఉద్యోగాల నియామకానికి దరఖాస్తులు స్వీకరిస్తున్నట్లు జిల్లా వైద్యాధికారి ధన్‌రాజ్ మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. మొబైల్ మెడికల్ యూనిట్‌లో వైద్యాధికారి(1), ల్యాబ్ టెక్నీషియన్(1), పారామెడికల్ కం అసిస్టెంట్(1) పోస్టుల భర్తీకి నోటిఫికేషన్ విడుదల చేసినట్లు తెలిపారు. అర్హత కలిగి వారు nirmal.telangana.gov.in నుంచి దరఖాస్తులు డౌన్‌లోడ్ చేసుకొని సంబంధిత అర్హత పత్రాలను జతచేసి జిల్లా వైద్యారోగ్య శాఖ అధికారి కార్యాలయం రూం.నె.ఎఫ్-25 ఐడీవోసీ ఎల్లపల్లి నిర్మల్ నందు ఈ నెల 24వ తేదీ లోపు దరఖాస్తు చేసుకోవాలని సూచించారు.

313 విత్తన డీలర్ల వద్ద 2,75,532 పత్తి విత్తనాల బ్యాగులు

ఎదులాపురం, జూన్ 18 : ఆదిలాబాద్ జిల్లాలోని అన్ని మండలాల్లో 313 మంది విత్తన డీలర్ల వద్ద 2,75,532 పత్తి విత్తనాల బ్యాగులు అందుబాటులో ఉన్నాయని జిల్లా వ్యవసాయశాఖ అధికారి పుల్లయ్య ఒక ప్రకటనలో తెలిపారు. జిల్లా రైతులు విత్తన లభ్యత పై ఎలాంటి ఆందోళన చెందవద్దన్నారు. కలెక్టర్ ఆదేశాల మేరకు జిల్లా, మండల స్థాయి టాస్క్ ఫోర్స్ కమిటీలను ఏర్పాటు చేశామని పేర్కొన్నారు.

బాధి గ్రామ రైతులకు న్యాయం చేయండి

ఎదులాపురం, జూన్ 18 : బేల మండలంలోని బాధి గ్రామ రైతులు గత 25 ఏళ్లుగా అదే గ్రామ శివారులోని సర్వే నంబర్ 58లోని అటవీ ప్రాంతాన్ని అనుకొని ఉన్న భూమిలో వ్యవసాయం చేసుకుంటున్న రైతులకు అటవీ శాఖ అధికారులు న్యాయం చేయాలని ఆదిలాబాద్ యువజన కాంగ్రెస్ అసెంబ్లీ ప్రధాన కార్యదర్శి సామ రూపేశ్ రెడ్డి అన్నారు. మంగళవారం జిల్లా అటవీ శాఖ కార్యాలయంలో డీఎఫ్‌వో ప్రశాంత్ పాటిల్‌ను కలిసి వినతిపత్రం అందజేశారు. ఈ విషయానికి డీఎఫ్‌వో స్పందిస్తూ రైతులకు తన పూర్తి సహకారం అందిస్తామన్నారు. కలిసిన వారిలో రైతులు వసంతరావ్, కొండల వినోద్, మాణిక్‌రావ్, శాలిక్, విలాస్, కొండల నారాయణ, దీపక్ ఉన్నారు.

నీట్‌ను రద్దు చేయాలి

ముథోల్, జూన్, 18 : నీట్ పరీక్షను రద్దు చేయాలని డిమాండ్ చేస్తూ ఎన్ఎస్‌యూఐ ఆధ్వర్యంలో మంగళవారం ముథోల్‌లోని నయాబాది చౌరస్తారో రాస్తారోకో నిర్వహించారు. ఈ సందర్భంగా మండలాధ్యక్షుడు శశికుమార్ మాట్లాడుతూ నీట్ పరీక్షలో జరిగిన అవకతవకలకు 24 లక్షల మందికి పైగా విద్యార్థుల జీవితాలు అంధకారంలో పడిందని మండిపడ్డారు. ఈ అవకతవకలపై సిట్టింగ్ జడ్జితో విచారణ జరిపించాలని కోరారు. దీనికి కేంద్ర ప్రభుత్వం బాధ్యత వహించాలన్నారు. వెంటనే నేషనల్ టెస్టింగ్ ఏజెన్సీ డైరెక్టర్‌ను తొలగించాలని పేర్కొన్నారు. కార్యక్రమంలో ఎన్ఎస్‌యూఐ బాసర మండల ఇన్‌చార్జి గంగాప్రసాద్, దశరత్, గౌతం, విష్ణు, శశికాంత్ పాల్గొన్నారు.

భైంసా, జూన్ 18 : నీట్ పరీక్షను రద్దు చేయాలని ఎన్ఎస్‌యూఐ జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ షేక్ అమ్జద్ అన్నారు. మంగళవారం పట్టణంలోని ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో విద్యార్థులతో కలిసి నిరసన తెలిపి మాట్లాడారు. నీట్ పరీక్షలో జరిగిన అవకతవకలపై సిట్టింగ్ జడ్జితో విచారణ జరిపించాలని డిమాండ్ చేశారు.

ఫైలేరియాపై జాగ్రత్తలు అవసరం

సోన్, జూన్ 18 : నిర్మల్ మండలం మేడిపల్లి గ్రామంలో డాక్టర్లు మంగళవారం ఫైలేరియా(బోధకాలు)పై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ